విజయానికి చిహ్నం విజయదశమి



మహేశ్వరం: శివగంగ రాజరాజేశ్వర ఆలయంలో మహిషాసురమర్ధిని దేవిగా అమ్మవారు

నియోజకవర్గంలో దసరా పండుగను ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. గ్రామాల్లో బతుకమ్మ ఆటలతో మహిళలు సందడి చేశారు. సాయంత్రం భక్తులు శమీ వృక్షానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రావణాసురుడి బొమ్మను దహనం చేశారు. ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పకున్నారు. దూర ప్రాంతాల్లో స్థిరపడ్డ కుటుంబికులు, బంధువులు తరలిరావడంతో గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంది.



మంత్రికి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్న మీర్‌పేట బీఆర్‌ఎస్ నేతలు



హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్ మైదానంలో ఏర్పాటు చేసిన రావణ ప్రతిమ



కందుకూరు: శమీ వృక్షానికి పూజలు చేస్తున్న భక్తులు



మీర్‌పేట సిర్లాహిల్స్‌లో ఏర్పాటు చేసిన రావణ ప్రతిమ వద్ద కార్పొరేటర్ భిక్షపతిచారి, స్థానికులు



కందుకూరు: రావణ దహనం చేస్తున్న ప్రజలు

క్లుప్తంగా

డాక్టర్ రామచంద్రరావుకు విశిష్ట కళారత్న అవార్డు

దిల్‌సుఖ్‌నగర్: ప్రపంచ నృత్య దినోత్సవం సందర్భంగా నెల్లూరు నగరంలో పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో వివిధ రంగాలల్లో విశిష్ట సేవాలందిస్తున్న పలువురికి అవార్డులు ప్రదానం చేశారు. ఆర్‌కేపురం డివిజన్ చిత్రలేవుట్ కాలనీకి చెందిన స్వచ్ఛంద సేవకులు, ఎస్‌ఆర్‌ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ ఎస్. రామచంద్రరావుకు విశిష్ట కళారత్న అవార్డును నెల్లూరు నగర మేయర్ పొట్లూరి ప్రవంతి జయవర్ధన్ చేతుల మీదుగా అందజేశారు.

సాయి భక్తుల భిక్షాటన

చైతన్యపురి: దిల్‌సుఖ్‌నగర్‌లోని సాయిబాబా ఆలయంలో పది రోజులుగా షిరిడీ సాయి 105వ మహాసమాధి పుణ్యతిధి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో బాగంగా మంగళవారం ఉదయం సాయిబాబాకు 108 వెండి కలశాలతో పవిత్ర నదీ జలాలు, ఆవుపాలతో అష్టోత్తర శత కలశాభిషేకం, నిర్వహించారు. 108 బంగారు పుష్పాలతో సువర్ణ పుష్పార్చన నిర్వహించారు. అనంతరం భక్తులు భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు. ట్రస్ట్ చైర్మన్ జి. మల్లయ్య తదితరులు పాల్గొన్నారు. పూజల్లో చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్లు బీవీ శ్యాంకుమార్, పద్మాకర్ ఆత్రే, ప్రధాన కార్యదర్శి పి.లక్ష్మీదేవి, జాయింట్ సెక్రటరీలు రవికుమార్, శ్యామలరావు, ట్రస్ట్ కార్యవర్గ సభ్యులు, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

ముగిసిన తక్కళ్లపల్లి ప్రీమియర్ లీగ్

యాచారం: యువత క్రీడల్లో రాణించాలని ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి మల్లేశ్ పేర్కొన్నారు. తక్కళ్లపల్లిలో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ సోమవారంతో ముగిసింది. ఈ సందర్భంగా విజేత జట్లకు తలారి మల్లేశ్ నగదు బహుమతులను అందజేశారు. కంబాలపల్లి రవీందర్ టీంకు మొదటి బహుమతి కింద రూ.6వేలు, పుచ్చల సచిన్ టీంకు రెండో బహుమతి కింద రూ.4 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు వెంకటేశ్, రమేష్, లింగం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

తలకొండపల్లి: మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లికి చెందిన జంగయ్య (62) అనారోగ్యానికి గురై మంగళవారం మృతి చెందాడు. మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్, సర్పంచ్ జయమ్మ, వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రేణురెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం జెడ్పీటీసీ తన ట్రస్టు సభ్యుడైన కల్వకుర్తి నియోజవర్గ అసెంబ్లీ గౌడసంఘం కన్వీనర్ అశోక్‌గౌడ్ రూ.3000, సర్పంచ్ జయమ్మ, వెంకటయ్య రూ.2000, రేణురెడ్డి రూ.3000 మొత్తం కలిపి రూ.8000 ఆర్థిక సహాయన్ని మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

వాహనదారులూ.. జర భద్రం

తుర్కయంజాల్: తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి సాగర్ రహదారి నుంచి కమ్మగూడ బాలయేసు చర్చికి వెళ్లే రోడ్డుపై పోచమ్మ దేవాలయం సమీపంలో రోడ్డుపైన పెద్ద గోతి ఏర్పడి ప్రమాదకరంగా మారింది. నిత్యం వాహనాల రద్దీతో ఉండే ఈ రోడ్డులో గోతి ఉన్నా అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవట్లేదని వాపోయారు. ఉన్నతాధికారులు స్పందించి గుంతను పూడ్చివేయాలని స్థానికులు కోరుతున్నారు.

తలకొండపల్లిలో పోలీసు కవాతు

తలకొండపల్లి: అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి, వెల్జాల్, పడకల్, రాంపూర్, తలకొండపల్లి తదితర సమస్యాత్మక గ్రామాల్లో మంగళవారం పోలీస్ కవాతు నిర్వహించారు. పోలింగ్ సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్ఐ శ్రీను తెలిపారు.

ఎమ్మెల్యేను కలిసిన భిక్షపతి

ఇబ్రహీంపట్నం: ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని.. బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బజారు భిక్షపతి మంగళవారం కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఘన విజయం సాధించి నియోజకవర్గ అభివృద్ధికి మునపటిలాగే పనిచేయాలని ఆకాంక్షించారు.

దేవేందర్‌గౌడ్‌ను కలిసిన నేతలు



దేవేందర్‌గౌడ్‌తో గౌడసంఘం నేతలు

అబ్దుల్లాపూర్ మెట్: విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకొని మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యుడు తూళ్ల దేవేందర్ గౌడ్‌ను సోమవారం గీత పనివారముల సంఘం రాష్ట్ర కార్యదర్శి బబ్బూరు దేవేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో కలిశారు. ఆయనకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు భూక్యై సాల్‌గౌడ్, యాదగిరిరెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

బీజేపీ జెండా ఎగరవేస్తాం

బడంగ్‌పేట్: మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్, ఆ పార్టీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, ఓబీసీ జాతీయ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్ ఆశీస్సులు తీసుకున్నారు. మంగళవారం మర్యాదపూర్వకంగా వారిని కలిసి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగుర చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కష్టపడి పనిచేస్తే తప్పకుండా విజయం సాధిస్తారని ఈటల, లక్ష్మణ్ సూచించారని తెలిపారు. అనంతరం అందెల తన అనుచరులతో పార్టీ జాతీయ నాయకుడు పాపయ్యగౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంగయ్యలను కలిసి తన విజయానికి కృషి చేయాలని కోరారు.



ఈటలను సన్మానిస్తున్న అందెల శ్రీరాములు

ఘనంగా ఆత్మీయ సమ్మేళనం



సబితారెడ్డిని అభినందిస్తున్న కాలనీవాసులు

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని బడంగ్‌పేట పెద్దబావి మల్లారెడ్డి గార్డెన్‌లో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్పొరేషన్ పరిధిలోని మల్లాపూర్, వెంకటాపూర్, బడంగ్‌పేట్, బాలాపూర్, నాదర్‌గుల్, మామిడిపల్లి, అల్మాస్‌గూడ, గుర్రంగూడ, తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలు, నాయకులు పాల్గొని సబితారెడ్డికి స్వాగతం పలికారు. మీ వెంటే మేము ఉంటామని ధైర్యం చెప్పారు. కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాలనీల సంక్షేమ సంఘం ప్రతినిధులు, మహిళలు, పొదుపు సంఘం మహిళలు పాల్గొన్నారు.

మల్‌రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

ఇబ్రహీంపట్నం: మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఆయన అభిమానులు ఘనంగా నిర్వహించారు.ఇబ్రహీంపట్నం జెడ్పీటీసీ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మహిపాల్, స్థానిక యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కరుణాకర్, రాఘవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరుపుకున్నారు. మల్‌రెడ్డికి భారీ గజమాల వేసి కరవాలం బహూకరించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, ఏ–బ్లాక్ పార్టీ అధ్యక్షులు పాండురంగారెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, ఆదిబట్ల మున్సిపల్ చైర్‌పర్సన్ ఆర్తిక, పార్టీ మండల అధ్యక్షులు రవీందర్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు ఆనంద్, నాయకులు తదితరులున్నారు.



కేక్ కట్ చేస్తున్న మల్‌రెడ్డి రంగారెడ్డి

బీఆర్‌ఎస్‌లో చేరిన బొక్క సదానంద్

చంపాపేట: ఎల్‌బీ నగర్ నియోజకవర్గ బీజేపీ సీనియర్ నాయకుడు బొక్క సదానంద్ రెడ్డి తన అనుచరులతో మంగళవారం ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ ఆయనకు పార్టీ కండువాలు కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం సదానంద్ మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి తాను బీఆర్‌ఎస్‌లో చేరానన్నారు. కార్యక్రమంలో నాయకులు కార్తీక్‌రెడ్డి, ముద్ద పవన్, నల్లా రఘుమారెడ్డి, గౌతమ్‌రెడ్డి, సుంకోజు కృష్ణమాచారి, కటికరెడ్డి అరవిందరెడ్డి, నిఖిల్, పార్టీలో చేరినవారిలో చందు, మనీష్, హకీమ్, అంజి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి

మలక్‌పేట: ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటు పడతానని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్ బలాల అన్నారు. అక్బర్ బాగ్ డివిజన్ అస్రఫ్ నగర్ కాలనీవాసులతో మంగళవారం జరిగిన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడుతూ, రాబోయే ఎన్నికల్లో మజ్లిస్ పార్టీని గెలిపించాలని కోరారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ఎల్లప్పుడు ముందుంటానని చెప్పారు. ఇంకా మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి శాయశక్తుల కృషి చేస్తానన్నారు. కార్పొరేటర్ సయ్యద్ మినాజుద్దీన్ మాట్లాడుతూ, డివిజన్‌లో రోడ్లు, పార్కులు అభివృద్ధి చేశామన్నారు. సమావేశంలో కాలనీవాసులు, మజ్లిస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పేలిన సిలిండర్ తప్పిన ప్రమాదం

సైదాబాద్: దసరా సందర్భంగా ఇంట్లో పిండివంటలు వండుతుండగా సిలిండర్ పేలి అగ్నిప్రమాదం సంభవించింది. సైదాబాద్ పోలీసుల కథనం ప్రకారం... ఐఎస్‌సదన్ డివిజన్ పరిధిలోని సింగరేణి కాలనీలో నివసించే శశికళ స్థానికంగా కిరాణాషాపు నిర్వహిస్తోంది. పండుగ సందర్భంగా సోమవారం రాత్రి ఇంట్లో ఆమె పిండివంటలు వండుతోంది. సిలిండర్‌లోని గ్యాస్ అయిపోవడంతో వేరే సిలిండర్ బిగిస్తుండగా హఠాత్తుగా పేలింది. దాంతో ఇంట్లో మంటలు వ్యాపించాయి. భయంతో శశికళ సహా ఇంట్లోని వారు బయటకు పరుగు తీశారు. వెంటనే స్థానికులు సమాచారం ఇవ్వడంతో అగ్నిమాపకం సిబ్బంది ఫైర్ ఇంజిన్‌తో అక్కడకు చేరుకొని మంటలు అదుపులోకి తెచ్చారు. ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదని, ఇంట్లోని పలు గృహోపకరణాలు దగ్ధమైనట్టు పోలీసులు తెలిపారు.

మహేశ్వరానికి భారీగా పెట్టుబడులు

విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి



బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారితో మంత్రి సబితారెడ్డి

దిల్‌సుఖ్‌నగర్: రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో శాంతి భద్రతలు కాపాడుతూ సురక్షిత పాలన అందిస్తున్నామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి అన్నారు. ఆర్‌కేపురం డివిజన్ చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మంత్రి, మహేశ్వరం బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిని సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో సోమవారం రాత్రి జరిగిన కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి సబితా ఇంద్రారెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మంత్రి సబితా రెడ్డి మాట్లాడుతూ, కాలనీలో కోట్లాది రూపాయలతో మహేశ్వరం నియోజకవర్గంలో వెల్లువలా పెట్టుబడులు వస్తున్నాయని, అనేక మందికి ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయన్నారు. పార్టీలో చేరిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, మహేశ్వరం అభివృద్ధి నియోజకవర్గంలో సబితమ్మ పాత్ర ఎంతో గొప్పదన్నారు. కోట్లాది రూపాయల నిధులు తెచ్చి అనునిత్యం ప్రజల మధ్యలో ఉండే సబితా ఇంద్రారెడ్డిని గెలిపించుకుంటామన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మహేశ్వరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ, డివిజన్ అధ్యక్షుడు నాగేష్, వెంకటేష్‌తో బీఆర్‌ఎస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ముగిసిన శ్రీవారి బ్రహ్మోత్సవాలు



సచివాలయనగర్‌లో వేంకటేశ్వరస్వామికి అభిషేకం నిర్వహిస్తున్న అర్చకులు

వనస్థలిపురం: వనస్థలిపురం సచివాలయనగర్‌లోని శ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో గత 10 రోజులుగా నిర్వహిస్తున్న శ్రీవారి బ్రహ్మోత్సవాలు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా మంగళవారం ఉదయం మూర్తి మంత్ర హోమం, మహా పూర్ణాహుతి, తిలకధారణ, అన్నప్రసాద వితరణ, సాయంత్రం దేవతోద్వాసన, పండిత సన్మానం, ఉత్సవ ముగింపు కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ కె.లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, వైస్ చైర్మన్ జగదీశ్‌కుమార్, కోశాధికారి శ్రీధర్, శ్యామల, రామలక్ష్మి, సాంబశివరావు, సునీల్‌కుమార్, వెంకటేశ్వర్‌రావు, రమేష్‌బాబు, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనప్రియ హోమ్స్‌లో...

ఎల్‌బీనగర్ చింతలకుంట జనప్రియ హోమ్స్‌లోని శ్రీ గోదా పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో గత 5 రోజులుగా నిర్వహిస్తున్న త్రయోవింశ వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం ముగిశాయి. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ చైర్మన్ పీ.వీ.నరసింహారావు, కార్యదర్శి కే.మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

- కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి

మాడ్గుల: కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలని కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. మాడ్గుల మండలం సుద్దపల్లి సర్పంచ్, ఆమనగల్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లుగౌడ్‌ను సోమవారం కసిరెడ్డి నారాయణరెడ్డి కలిశారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన వెంకటేశ్వర్లుగౌడ్‌ను తిరిగి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో సముచితస్థానం కలిస్తామని కాంగ్రెస్ విజయం కోసం పనిచేయాలని కోరారు. అంతకుముందు కసిరెడ్డి నారాయణరెడ్డిని మాడ్గుల ఎంపీపీ పద్మారెడ్డి, కడ్తాల ఎంపీపీ కమ్లీ కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, నాయకులు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక..

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం కోనాపూర్‌కి చెందిన వివిధ పార్టీల నాయకులు మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. హైదరాబాద్‌లో కసిరెడ్డి నివాసంలో జరిగిన కార్యక్రమంలో ఆయన సమక్షంలో పలువురు హస్తం పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్, రాములు తదితరులు ఉన్నారు.



మాడ్గుల: ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డితో నాయకులు

గెలుపే లక్ష్యంగా పనిచేద్దాం

కడ్తాల్: మండల కేంద్రంలోని ఎస్ఎల్ఆర్ గార్డెన్‌లో గురువారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించనున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు బీచ్యానాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. సమావేశానికి సీడబ్ల్యూసీ సభ్యుడు చల్లా వంశీచంద్‌రెడ్డి, అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్ హాజరవుతున్నట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ ప్రచార కార్యాచరణ గురించి చర్చించడం జరుగుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేయాలన్నారు. కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, అనుబంధ సంఘాల నాయకులు పెద్దసంఖ్యలో హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి బీక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింహ, ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, భాస్కర్‌రెడ్డి, బాల్‌రాజ్, లక్ష్మయ్య, రామకృష్ణ, రాజేశ్, రవి, భానుకిరణ్ పాల్గొన్నారు.

మంచిరెడ్డితోనే నియోజకవర్గ అభివృద్ధి



ప్రచారంలో బీఆర్‌ఎస్ నాయకులు

- బీఆర్‌ఎస్ నేతల ఇంటింటి ప్రచారం

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఆపార్టీ నాయకుడు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఏనుగు బుచ్చిరెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం తుర్కగూడలో బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి ఆయన ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం, ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ప్రజల మనిషిగా పేరున్న కిషన్‌రెడ్డిని నాలుగోసారి ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ పవిత్ర, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు భరత్‌రెడ్డి, ఉపసర్పంచ్ నరేందర్‌రెడ్డి, నాయకులు సురేష్, వీ.సురేష్, రాజేందర్‌రెడ్డి, బుగ్గరాములు, ప్రభాకర్‌రెడ్డి, లింగారెడ్డి, జలంధర్, విఘ్నేశ్వర్ పాల్గొన్నారు.

గులాబీ జెండా ఎగురవేస్తాం..

ఇబ్రహీంపట్నం రూరల్: ఇబ్రహీంపట్నం గడ్డపై మరోమారు గులాబీ జెండా ఎగురవేస్తామని ఎంపీపీ కృపేశ్ స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ మంగళవారం ఇబ్రహీంపట్నంలోని పోచారంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. గ్రామశాఖ అధ్యక్షుడు రమేష్, నాయకులు.. కృష్ణ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.